ఘనంగా సద్దుల బతుకమ్మ


వంగపహాడ్‌లో బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే నాగరాజు


వడ్డేపల్లి టీఎన్‌జీఓఎస్ కాలనీ ఫేస్ -2లో..




యాదవనగర్ కెనాల్ వద్ద బతుకమ్మ సంబరాలు


బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు

నగర వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ సంబరాలను మహిళలు, యువతులు, చిన్నారులు మంగళవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఒకచోట ఉంచి వాటిచుట్టూ తిరుగుతూ ఆడిపాడారు. అనంతరం చెరువులు, కుంటల్లో వాటిని నిమజ్జనం చేశారు.
– సాక్షి నెట్‌వర్క్


సోమిడి ఎల్లమ్మ చెరువు వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు


శివనగర్‌లో మాట్లాడుతున్న కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి


అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలోని హ్యూస్టన్ నగరంలో బతుకమ్మ సంబరాల్లో మహిళలు


ఎస్ఆర్‌నగర్ చెరువు కట్ట వద్ద..


శివనగర్‌లో అలంకరించిన బతుకమ్మతో మహిళలు

క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో అక్టోబర్ 1న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని టీజీ ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. ఎక్సైజ్ కాలనీ, రెవెన్యూ కాలనీ, కేఎల్ఎన్ రెడ్డి కాలనీ, సుబేదారి ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రేపు కేయూలో గాంధీ జయంతి

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో గురువారం ఉదయం యూనివర్సిటీ పరిపాలన భవనం ప్రాంగణంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం తెలిపారు. ఈ మేరకు మంగళవారం సర్క్యులర్ జారీ చేశారు. ఈ కార్యక్రమానికి బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు హాజరు కావాలని కోరారు.

3న బంద్‌కు సహకరించాలి



న్యూశాయంపేట: కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టం –2025కు వ్యతిరేకంగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు రెండో విడత పిలుపులో భాగంగా ఈనెల 3న బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం జరగనున్న బంద్‌కు సహకరించాలని కోరుతూ ముస్లిం యూనిటీ అండ్ డెవలప్‌మెంట్ మూవ్‌మెంట్ (ఎంయూడీఎం) బాధ్యులు హనుమకొండ చౌరస్తాలోని దుకాణదారులకు మంగళవారం విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడు ఎంఏ.సుభాన్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ అలీ జుబేర్, ఉపాధ్యక్షుడు జుబేర్ గపూర్, మహ్మద్ నయీం, ఖాజా అస్లాం, బాబర్, ఇస్మాయిల్, అహసాన్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సత్రం అధ్యక్షుడిగా గట్టు మహేష్‌బాబు




రామన్నపేట: నగరంలోని రామన్నపేటలోని ఆర్యవైశ్య సత్రం అధ్యక్షుడిగా మళ్లీ మరోసారి గట్టు మహేష్‌బాబు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆధ్యాత్మికవేత్త తాటిపల్లి రాజేశ్వర్‌రావు తెలిపారు. మంగళవారం నిర్వహించిన ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా గంప అమర్‌నాథ్, కోశాధికారిగా పడిశాల నాగరాజు, ఉపాధ్యక్షుడిగా పెద్ది ప్రభాకర్, సంయుక్త కార్యదర్శిగా సోమరామయ్య, సభ్యులుగా గోరంటల యాదగిరి, బ్రహ్మదేవర సోమలింగం, తాటికొండ చక్రపాణి, రాజేశ్వర్‌రావు, పిన్న మోహన్‌రావు, తోట సోమేశ్వర్, డాక్టర్ బచ్చు మురళీకృష్ణ, నాగబండి నర్సింహారావు, నమశ్శివాయ, వైకుంఠం, సతీష్ ఎన్నికైనట్లు రాజేశ్వర్‌రావు వెల్లడించారు.

వైన్ షాపులకు బినామీలు టెండర్లు వేయొద్దు

హన్మకొండ: గౌడ కులస్తులకు కేటాయించిన వైన్ షాపులకు బినామీలు టెండర్లు వేయొద్దని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ సూచించారు. ఒకవేళ బినామీలు టెండర్లు వేసి దక్కించుకుంటే ఆ దుకాణాలు నడవకుండా అడ్డుకుంటామని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గౌడ కులస్తులకు ప్రభుత్వం కేటాయించిన 15 శాతం రిజర్వేషన్ కల్పించిన వైన్ షాపులలో ఇతర కులస్తులు బినామీ పేర్లతో టెండర్లు వేస్తే ఊరుకునేది లేదని స్పష్టంచేశారు. మద్యం అమ్మడం గౌడ కులస్తుల కులవృత్తి అని, దాన్ని గుర్తించిన ప్రభుత్వాలు వైన్ షాప్‌లలో గౌడ కులస్తులకు 15 శాతం రిజర్వేషన్ కల్పించిందని పేర్కొన్నారు.

కార్మికులకు చీరల పంపిణీ



హన్మకొండ చౌరస్తా: హనుమకొండలోని కొత్తూరులో బీఆర్ఎస్ పార్టీ 5వ డివిజన్ అధ్యక్షుడు బొల్లెపల్లి పున్నంచందర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య కార్మికులకు మంగళవారం చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పండుగ సాగర్, చౌదరి కృష్ణ, నారాయణగిరి రాజు, మూల ప్రభాకర్, దాసరి సమ్మన్న, రఘు, దాసరి సాంబమూర్తి, ప్రభాకర్, భార్గవ్ పాల్గొన్నారు.

29వ డివిజన్‌లో..



రామన్నపేట: దసరా పండుగ పురస్కరించుకొని నగరంలోని 29వ డివిజన్ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య మహిళా కార్మికులకు మంగళవారం చీరలు పంపిణీ చేశారు.

'గ్రూప్ -1' ఉద్యోగులకు సన్మానం


విలాయత్ అలీని సన్మానిస్తున్న సభ్యులు


సాయితేజను సన్మానిస్తున్న మెపా నాయకులు


జేసీ పాల్‌ను సన్మానిస్తున్న ప్రకాశ్, తదితరులు

హన్మకొండ: గ్రూప్ –1లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి డిప్యూటీ కలెక్టర్‌గా నియమితులైన విలాయత్ అలీని అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం నాయకులు, తపాలా ఉద్యోగులు సన్మానించారు. ఐనవోలు మండలం పున్నేలు గ్రామానికి చెందిన ఎండీ.మహబూబ్ అలీ, షమీమ్ దంపతుల కుమారుడు విలాయత్ అలీ బీసీ –ఈ కేటగిరిలో రాష్ట్ర మొదటి ర్యాంక్ సాధించి మంచిర్యాల డిప్యూటీ కలెక్టర్‌గా నియమితులయ్యారు. వరంగల్ మండిబజార్‌లోని నివాస గృహంలో విలాయత్ అలీని తపాలా ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షుడు బొద్దున వెంకటేశ్వర్లు, ఆత్మీయ మిత్ర బృందం పిట్ట రాజు, టి.కమలాకర్, ఎ.రవి ప్రసాద్, కె.పరమేశ్వర్ మంగళవారం కలిసి అభినందించారు.

డీఎస్పీ పులి సాయితేజకు..

గ్రూప్ –1లో డీఎస్పీగా ఎంపికైన పులి సాయితేజ ముదిరాజ్‌ను ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) ఆధ్వర్యంలో సన్మానించారు. హనుమకొండ నయీంనగర్‌లోని స్వగృహంలో సాయితేజను మెపా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్, నాయకులు మంగళవారం అభినందించారు. టీజీ ఎన్పీడీసీఎల్ రిటైర్డ్ ఏడీఈ పులి కిషన్, జ్యోతి దంపతుల కుమారుడు పులి సాయితేజ గ్రూప్ –1లో 29వ రాష్ట్ర ర్యాంకు సాధించి డీఎస్పీగా ఎంపికయ్యారు. కార్యక్రమంలో మెపా జిల్లా అధ్యక్షుడు పులి రాజేష్, నాయకులు పొన్నం రాజు ముదిరాజ్, నీరటి రాజు ముదిరాజ్, పులి ప్రభాకర్ ముదిరాజ్, పల్లెబోయిన సూర్యప్రకాష్, సాయితేజ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

డీఎస్పీగా ఎంపికైన జేసీ పాల్‌కు..

వరంగల్ చౌరస్తా: గ్రూప్ –1లో డీఎస్పీగా ఎంపికైన వరంగల్ అబ్బనికుంట యాకుబ్ పురకు చెందిన సూరారపు జేసీ పాల్‌ను టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్, తదితరులు మంగళవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సబ్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ గౌస్ ఖాన్, యాకుపుర మసీదు కమిటీ అధ్యక్షుడు మమ్మద్ యూసఫ్ అలీ, కాంగ్రెస్ నాయకులు సందెల లాజర్, గుండేటి శ్యాం కుమార్, ఠాగూర్, భజరంగ్ సింగ్, పార్నంది సాగర్, తదితరులు పాల్గొన్నారు.

రావణ వధకు ఏర్పాట్లు పూర్తి

ఖిలా వరంగల్: వరంగల్ రంగశాయిపేటలోని మహంకాళి దేవాలయ ప్రాంగణంలో గురువారం సాయంత్రం నిర్వహించనున్న రావణ వధకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గుండు పూర్ణచందర్ తెలిపారు. వరంగల్ రంగశాయిపేటలోని మహంకాళి గుడి ఆవరణలో ఉత్సవ కమిటీ ఆహ్వాన ప్రతికను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 36 ఫీట్ల రావణ ప్రతిమ, మిరుమిట్లు గొలిపే బాణసంచాతో పాటు సాంస్కృతిక, ఆర్కెస్ట్రా ప్రోగ్రాంలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. రావణ వధకు మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ సారయ్య, సికింద్రాబాద్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ డాక్టర్ కంచ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు, తదితరులు హాజరవుతారని తెలిపారు.


ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కార్యదర్శి దామెరకొండ కరుణాకర్, ముత్తినేని రామమూర్తి, కొక్కొండ భాస్కర్, పరికిపండ్ల రాజేశ్వర్‌రావు, రామకృష్ణ ప్రసాద్, మండల లక్ష్మయ్య, మనోహర్, పస్తం భిక్షపతి, శంకేశి వెంకటేశ్వర్లు, రమేష్, వీరేశం, కిరణ్, రాజేందర్, కుమార్, అశోక్, వీరస్వామి, ప్రదీప్, మల్యాద్రి, కర్నే రవీందర్, రమేష్, పాకాల చక్రపాణి, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీలో సబ్జెక్ట్ తప్పిందని..

మనస్తాపంతో ఆత్మహత్యకు యత్నించిన విద్యార్థి చికిత్స పొందుతూ మృతి

ఖిలా వరంగల్: డిగ్రీలో ఒక సబ్జెక్ట్ తప్పిందని మనోవేదనకు గురైన ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడి ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేటకు చెందిన రాయబారపు శ్రీనివాస్‌కు ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు వరంగల్ శివనగర్‌లో ఉంటున్నాడు. చిన్నకుమారుడు అరుణ్‌కుమార్ డిగ్రీ ఉత్తీర్ణత కాకపోవడంతో కంప్యూటర్ నేర్చుకునేందుకు వరంగల్‌కు వచ్చి తన సోదరుడి ఇంట్లో ఉంటున్నాడు. గత నెల 26న ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి ఎంజీఎంకు తరలించగా, చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. మృతుడి తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మిల్స్ కాలనీ ఇన్‌స్పెక్టర్ బొల్లం రమేష్ తెలిపారు.

భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు


దుర్గా నిత్యగా రాజరాజేశ్వరి దేవి


దుర్గాదేవి అలంకరణలో లలితాదేవి


హసన్‌పర్తి: సత్యసాయి కాలనీలో హోమంలో అర్చకులు, భక్తులు

హన్మకొండ కల్చరల్: వరంగల్ ఎంజీఎం ఎదురుగా ఉన్న రాజరాజేశ్వరి దేవి ఆలయంలో దేవీ శర్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయ అర్చకుడు ఎల్లంభట్ల లక్ష్మణశర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని దుర్గా నిత్యగా మంగళవారం అలంకరించి త్వరిత క్రమంలో పూజలు జరిపారు.

దుర్గాదేవి అలంకరణలో లలితాదేవి

ఖిలా వరంగల్: వరంగల్ శివనగర్ సీతారామచంద్ర స్వామి దేవాలయంలోని లలితాదేవి మాత ఆలయంలో లలితాదేవి మాత మంగళవారం దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో మంచాల కృష్ణమూర్తి, శ్రీరాం రాజేష్, రావికంటి అశోక్, ఆడెపు శ్యామ్, నవీన్, సుధాకర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

55వ డివిజన్‌లో హోమం

హసన్‌పర్తి: 55వ డివిజన్ సత్యసాయి కాలనీలో హోమ కార్యక్రమాన్ని మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవి శరన్నరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన హోమంలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సత్యసాయి కాలనీ కమిటీ అధ్యక్షుడు తుమ్మ రామకృష్ణారెడ్డి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి


వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

న్యూశాయంపేట: శ్రామిక మహిళలకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు. సీఐటీయూ శ్రామిక మహిళా హనుమకొండ జిల్లా సదస్సు రజిత అధ్యక్షతన హనుమకొండ రాంనగర్‌లోని కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి మాట్లాడుతూ శ్రామిక మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ నిరంతర పోరాటాలు చేస్తోందని తెలిపారు. రాగుల రమేష్ మాట్లాడుతూ శ్రామిక మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల 5, 6వ తేదీల్లో కాగజ్‌నగర్‌లో జరగనున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మహాసభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. సదస్సులో నాయకులు హైమావతి, జమున, శోభారాణి, రమాదేవి, యాకూబి, లీల, స్వప్న, కళావతి, శాంత తదితరులు పాల్గొన్నారు.

నిజరూప దర్శనమిచ్చిన శ్వేతార్కుడు



కాజీపేట: కాజీపేట శ్వేతార్క మూల గణపతి దివ్యక్షేత్రంలో స్వామి వారు భక్తులకు మంగళవారం నిజరూప దర్శనం ఇచ్చారు. అర్చకులు పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు జరిపించారు. అనంతరం శాశ్వత దాతలు అందించిన చేయూతతో తయారు చేయించిన వెండి తొడుగులను స్వామి వారికి అలంకరించారు.

ఉద్యోగులకు ఉద్యోగ విరమణ సహజం


సదానందంను సన్మానిస్తున్న రిజిస్ట్రార్, తదితరులు

కేయూ క్యాంపస్: ఉద్యోగులకు ఉద్యోగ విరమణ సహజం అని కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం అన్నారు. కేయూలోని ఫార్మసీ కళాశాలలో ఉద్యోగ విరమణ పొందిన ఎం.సదానందంను రామచంద్రం, కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి, తదితరులు మంగళవారం సన్మానించారు. ఫార్మసీ కళాశాల డీన్ ప్రొఫెసర్ గాదె సమ్మయ్య, కేయూ ఎన్జీటీ అసోసియేషన్ అధ్యక్షుడు నవీన్, జనరల్ సెక్రటరీ వల్లాల తిరుపతి, కోశాధికారి తాటి దామోదర్, క్లాస్ ఫోర్త్ ఎంప్లాయీస్ అసోసియేషన్ బాధ్యుడు మొగిలి పాల్గొన్నారు.


వేణుగోపాల్ దంపతులను సన్మానిస్తున్న నిట్ డైరెక్టర్

ప్రశాంత జీవనం గడపాలి

కాజీపేట అర్బన్: ఉద్యోగ విరమణ అనంతరం ప్రతీ ఉద్యోగి ప్రశాంత జీవనం గడపాలని నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుదీ సూచించారు. సామాజిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. నిట్ వరంగల్‌లోని సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన సుంకరి వేణుగోపాల్ దంపతులను మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో నిట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


సరోజనను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ చంద్రమౌళి, సిబ్బంది

సరోజనకు సన్మానం

విద్యారణ్యపురి: హనుమకొండలోని ప్రభుత్వ పింగిళి మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన సరోజనను ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రమౌళి, బోధన, బోధనేతర సిబ్బంది కళాశాలలో మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ సరోజన తన విధుల పట్ల అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. సభ్యులు, అధ్యాపకులు శ్రీలత, లకన్ సింగ్, సామ్యూల్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆదర్శంగా తీర్చిదిద్దుతా..


కమ్యూనిటీ హాల్‌కు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

హసన్‌పర్తి: కాలనీలను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. 56వ డివిజన్ గోపాలపురం వెంకటేశ్వరస్వామి కాలనీ రోడ్డు –4లో ప్రతిష్ఠించిన దుర్గామాత అమ్మవారిని ఎమ్మెల్యే మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలో పేరుకుపోయిన పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అప్పటికప్పుడే రూ.4.9 లక్షలు మంజూరు చేస్తూ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కాలనీ కమిటీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, ఎన్ఎస్‌యూఐ జిల్లా మాజీ అధ్యక్షుడు వీసం సురేందర్ రెడ్డి, కాలనీ కమిటీ సభ్యులు విజేందర్‌రెడ్డి, అనిల్ రావు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

గోల్డ్ మెడలిస్ట్ రమ్యశ్రీకి సన్మానం


రమ్యశ్రీని సన్మానిస్తున్న గణేష్‌నగర్ ప్రతినిధులు

మామునూరు: వరంగల్ తిమ్మాపురం శివారు రాంగోపాలపూర్‌కు చెందిన యాడాల జగపతి బాబు కుమార్తె యాడాల రమ్యశ్రీ ఎల్ఎల్‌బీ, ఎంఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (కేయూ)లో గోల్డ్ మెడల్ సాధించింది. ఈ మేరకు ఆమెను వరంగల్ గవిచర్ల రోడ్డులో గణేష్‌నగర్ ప్రతినిధులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు శ్రీనివాసరావు, శాగంటి స్వామి, దామెర రాజశేఖర్, గంద్రాతి రవి, గై కిరణ్‌కుమార్, కందగట్ల రాకేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే సతీష్‌కు జన్మదిన శుభాకాంక్షలు


శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

హన్మకొండ: హుస్నాబాద్ మాజీ శాసనసభ్యుడు వొడితల సతీష్ కుమార్‌ను బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ సన్మానించారు. హనుమకొండ హంటర్ రోడ్డులోని స్వగృహంలో సతీష్‌కుమార్‌ను మంగళవారం కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పులి రజనీకాంత్, జోరిక రమేష్, బుద్దె వెంకన్న, మేకల బాబురావు, పోలెపల్లి రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.



సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ అర్బన్:
9951602875 9553955722
9010299096
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎల్. రాజేష్ వర్మ (SR) : 9885438059 (హన్మకొండ)
వి. రాజ్ కుమార్ (SR) : 9966290903 (హన్మకొండ)
కె. రవీందర్ (SR) : 9705236356 (వరంగల్)
పి.చంద్రశేఖర్ (ACO) : 9963646944 (వరంగల్)